

మార్కెట్‌లో కార్తీక సందడి

- నేడు కార్తీక పౌర్ణమి
- మార్కెట్‌లో జోరుగా పూజా సామగ్రి కొనుగోళ్లు
- ఆలయాల్లో నేడు దీపారాధనలు, సామూహిక వ్రతాలు



భీమ్‌గల్‌లో దీపారాధన..



మార్కెట్‌లో పూలు కొనుగోలు చేస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రజలు కార్తీక పౌర్ణమిని వైభవంగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. శుక్రవారం కార్తీక పూజలు, దీపారాధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉసిరి దీపాలను వెలిగించి పూజలు చేయనున్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని పూజా సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. జిల్లా నలుమూలల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి పూజా సామగ్రితో పాటు చెరుకు గన్నేలు, అరటి ఆకులు, బంతిపూలు, పూజకు కావాల్సిన పూలు, ఉసిరి వంటి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ మధ్యకాలంలో పండితులు ఉసిరికాయ ఉన్న కొమ్మకే పూజ చేయాలని చెప్పడంతో ఉసిరి కొమ్మకు డిమాండ్ పెరిగింది. నిన్న మొన్నటి వరకు రూ.20 ఉన్న కొమ్మలు, రూ.50, రూ.100 అమ్మకాలు జరిగాయి. జిల్లా కేంద్రంలోని ప్రధాన మార్కెట్ అయిన గాంధీచౌక్, వీక్లీమార్కెట్, రైల్వేస్టేషన్, హనుమాన్ జంక్షన్, మల్టీప్లెక్స్ చౌరస్తా, గోల్‌హనుమాన్ చౌరస్తా, కంఠేశ్వర్ బైపాస్ రోడ్, తదితర ప్రాంతాల్లో కొనుగోళ్లతో రద్దీగా మారింది.





నవీపేట రామాలయంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్న మహిళలు



ఉసిరి కొనుగోలు చేస్తూ..

బడాభీమ్‌గల్‌లో ఇసుక డంపులు

- వే బిల్లుల ముసుగులో ఇసుక అక్రమ రవాణా
- దర్జాగా సాగుతున్న ఇసుక దందా
- అక్రమ వ్యాపారానికి ఓ ప్రజాప్రతినిధి అండదండ!
- మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీసు అధికారులు



కప్పలవాగు నుంచి తరలించి విల్వ చేసిన ఇసుక

7

కన్నుల పండువగా డోలాసేవ

- గోవిందనామస్మరణతో మార్మోగిన లింబాద్రిగుట్ట
- నేడు లింబాద్రి గుట్ట జాతర





గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి కసరత్తు

- ఓటరు ఎన్‌రోల్‌మెంట్‌కు నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,58,579 మంది దరఖాస్తు
- పరిశీలిస్తున్న నియోజకవర్గాల ఎన్నికల అధికారులు
- ఈనెల 23న ఓటరు ముసాయిదా జాబితా ప్రకటన

నిజామాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ సిద్ధమవుతుండగా ఓటరు నమోదు ఈ దఫా ఎక్కువగానే జరిగింది. గత ఎన్నికలకంటే ఎక్కువగా ఈ దఫా గ్రాడ్యుయేట్‌లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి కావడంతో అధికారులు జాబితాను పరిశీలిస్తున్నారు. అర్హులైన ఓటర్లను గుర్తించడంతో పాటు ఓటరుగా అవకాశాన్ని కల్పిస్తున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగగా ఈ నెల 23న ముసాయిదా జాబితాను ప్రకటించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. కరీంనగర్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు పత్రాలను పరిశీలిస్తున్నారు. అన్ని మండలాల వారిగా వాటిని సరి చూడటంతో పాటు సమయంలోపు పూర్తి చేసి జాబితా ప్రకటించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ దఫా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైన నేతలు, ఉత్సాహవంతులు ఎక్కువ మొత్తంలో ఓటర్లుగా నమోదు అయ్యేందుకు ప్రయత్నాలు చేశారు. గ్రాడ్యుయేట్‌లకు సంబంధించిన వివరాలను తీసుకోవడంతో పాటు ఆన్‌లైన్ చేసి ఓటరుగా నమోదు అయ్యే విధంగా ఏర్పాట్లను చేశారు.

మార్చి 29న ముగియనున్న పదవీ కాలం

ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవీకాలం మార్చి 29న ముగియనుంది. ఆలోపు ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు కొత్త ఎమ్మెల్సీ ఎన్నికను చేపట్టానున్నారు. గ్రాడ్యుయేట్‌తో పాటు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికను కూడా నిర్వహించనున్నారు. టీచర్ ఎమ్మెల్సీకి ఉపాధ్యాయులు ఓటు వేయనుండగా గ్రాడ్యుయేట్‌కు మాత్రం 2021లోపు పూర్తి చేసుకున్న వారికి అవకాశం కల్పించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ అక్టోబర్ 1 నుంచి మొదలైంది. నవంబర్ 6 వరకు కొనసాగింది. ఈ ఎన్నికల కోసం ఓటర్ల నమోదు ప్రక్రియను మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో చేపట్టారు. పదిహేను జిల్లాల పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం మొత్తం 3లక్షల 58వేల 579 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. వీటిలో ఆన్‌లైన్‌లో 3లక్షల 55వేల 496 మంది నమోదు చేసుకోగా, ఆఫ్‌లైన్‌లో 3వేల 83 మంది నమోదు చేసుకున్నారు. అన్ని జిల్లాల పరిధిలో నమోదైన దరఖాస్తులను ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటి వరకు మొత్తం 2లక్షల 41వేల 381 మంది ఆన్‌లైన్ దరఖాస్తులను అధికారులు సరిగ్గా ఉండటంతో ఓటరుగా అవకాశం కల్పించారు. ఆఫ్‌లైన్‌లో చేసిన దరఖాస్తుల్లో 1535కు అవకాశం ఇచ్చారు. ఇప్పటి వరకు 27వేల 113 దరఖాస్తులను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఇంకా ఎన్నికల అధికారుల వద్ద ఆన్‌లైన్ దరఖాస్తులు 87వేల 2 పెండింగ్‌లో ఉండగా ఆఫ్‌లైన్‌లో 1506 పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం 88వేల 508 దరఖాస్తులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటిని ఈనెల 20లోపు క్లియర్ చేసి ఈనెల 23న ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోసం నిజామాబాద్ జిల్లా పరిధిలో 33 మండలాల్లో 29వేల 514 మంది దరఖాస్తులను చేశారు. వీటిలో ఆన్‌లైన్‌లో 29వేల 205 మంది దరఖాస్తు చేయగా ఆఫ్‌లైన్‌లో 309 మంది దరఖాస్తులు చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారిలో 22వేల 278 దరఖాస్తులను అంగీకరించారు. ఆఫ్‌లైన్‌లో 103ను ఓకే చేశారు. 1215 దరఖాస్తులను తిరస్కరించారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని 25 మండలాల్లో మొత్తం 15వేల 249 మంది దరఖాస్తులను చేసుకున్నారు. వీటిలో ఆన్‌లైన్ 14వేల 836 ఉండగా, ఆఫ్‌లైన్ 413 ఉన్నారు. వీటిలో ఆన్‌లైన్ దరఖాస్తులు 7710 ఇప్పటి వరకు ఓకే చేశారు. ఆఫ్‌లైన్ 222 ఓకే చేశారు. 383 దరఖాస్తులను తిరస్కరించారు. ప్రస్తుతం ఉన్న దరఖాస్తులన్నీ నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తున్నారు. 87 మంది చేసిన దరఖాస్తులతో పాటు పూర్తిగా పరిశీలించిన తర్వాతనే తిరస్కరిస్తున్నారు. ఈనెల 23న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 30న తుది జాబితాను ఎన్నికల కమీషన్ ప్రకటిస్తుంది. ఈ జాబితా ఆధారంగానే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహిస్తారు.

ఆశావహుల ప్రయత్నాలు

ఈ దఫా గ్రాడ్యుయేట్ ఎన్నికలకు ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. ఉద్యోగం చేస్తున్న వారితో పాటు రాజకీయ పార్టీల నేతలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల నుంచి కూడా పోటీ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కొంత మంది విద్యాసంస్థల యజమానులు కూడా పోటీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కీలకమైనవి గ్రాడ్యుయేట్ ఓటర్లు కావడంతో ఎక్కువ మంది పోటీపడి ఎన్‌రోల్‌మెంట్ జరిగే విధంగా చూశారు. ఎవరికి వారే తమ అనుచర వర్గాన్ని రంగంలోకి దింపి పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశారు. ఓటర్లుగా ఎక్కువ మంది గ్రాడ్యుయేట్‌లు ఎన్‌రోల్‌మెంట్ అయ్యే విధంగా ప్రయత్నాలను చేశారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక 2019లో జరిగింది. అప్పుడు ఎన్‌రోల్‌మెంట్ ఇంత పెద్ద ఎత్తున జరగలేదు. ఆ ఎన్నికల్లో కేవలం రెండు లక్షలలోపు మందే ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఈ దఫా మాత్రం ఎక్కువ మంది పోటీ పడుతుండటం వల్ల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియ ఎక్కువగా జరిగింది. తమ దగ్గరగా ఉన్నవారితో పాటు ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో సభలు, సమావేశాలు వివిధ సంఘాలతో నిర్వహించి ఓటర్లుగా నమోదు అయ్యే విధంగా చేశారు. తమ వర్గం వారితో గ్రాడ్యుయేట్‌ల వివరాలు తీసుకొని ఓటరుగా నమోదు అయ్యే విధంగా ఎన్‌రోల్‌మెంట్ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో ఈ దఫా ఎక్కువ మొత్తంలో దరఖాస్తులను చేశారు. కొత్త సంవత్సరం ఆరంభంలో ఈ ఎన్నిక కోసం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో ఇప్పటి నుండే పోటీపడే అభ్యర్థులు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో తిరుగుతూ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. తమకు అనుకూలంగా గ్రాడ్యుయేట్లు మారే విధంగా చూడటంతో పాటు తమను గెలిపిస్తే ఏ విధమైన కార్యకలాపాలు చేపడుతారో వివరిస్తున్నారు. పూర్తిస్థాయిలో ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ప్రధాన పార్టీల నుంచి మాత్రం ఇప్పటి వరకు ఈ ఎన్నికలపై దృష్టిపెట్టలేదు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత అభ్యర్థులను నిర్ణయించే అవకాశం ఉంది. ఎక్కువ మంది నేతలు అధికార పార్టీ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలలను కలిసి అవకాశం ఇప్పించాలని కోరుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కూడా బలమైన నేతలను బరిల దింపేందుకు సిద్ధమవుతున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు మాత్రం ముసాయిదా జాబితాను ప్రకటించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.



మెంట్రాజ్‌పల్లి వద్ద ధాన్యం కొనుగోలును పరిశీలన చేస్తున్న మంత్రి జూపల్లి

ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకే ప్రతిపక్షాల ఆరోపణలు

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నిజామాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో మభ్యపెట్టే ప్రయత్నాలను చేస్తున్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.డిచ్‌పల్లి, ఆర్మూర్, ఎడపల్లి మండలాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం పరిశీలించి అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో రూ.60వేల కోట్ల అప్పులు చేస్తే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8లక్షల కోట్ల అప్పులను చేశారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. వారు చేసిన అప్పులపై ప్రస్తుత ప్రభుత్వం వడ్డీ రూపంలో రూ.6వేల కోట్లను నెలకు కడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా నెరవేరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వంట గ్యాస్ 500 రూపాయలకే పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాల మాఫీని అమలు చేస్తున్నామన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ అర్హులైన రైతులందరికి రైతుభరోసా కింద లబ్ధిచేకూరుస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం కింద ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామన్నారు.

తరుగు, కడతా పేరిట కోతలు విధిస్తే చర్యలు

ఏగ్రేడ్ ధాన్యాన్ని కనీస మద్దతు ధర క్వింటాలుకు 2320 రూపాయలను ఇస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొన్న సన్నాలకు ప్రభుత్వం 500రూపాయల బోనస్ చెల్లిస్తున్నారని అన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వెంట వెంటనే కొనుగోలు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని ఆయన ఆదేశాలు ఇచ్చారు. తరుగు, కడతా పేరుమీద కోతలు విధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో లాగా ఎలాంటి మోసాలకు తావులేకుండా కొనుగోళ్లను చేపట్టాలన్నారు. ఏ ఒక్కరైతుకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో గతంలో అవినీతి జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే వాటికి రసీదులు ఇవ్వాలన్నారు. రైస్‌మిల్లులకు వెళ్లిన తర్వాత నష్టపోకుండా ఈ రసీదులు పనిచేస్తాయని అన్నారు. గతంలో మిల్లులకు వెళ్లిన తర్వాత కడతా, ఇతర పేర్లతో కతరుగు తీశారని అన్నారు. రైతులకు ఇబ్బందులు తీసుకొచ్చారని అన్నారు. అటువంటి పరస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

సర్వే ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, స్థితిగతుల విశ్లేషణ కోసమే ప్రభుత్వం ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా అన్ని వర్గాల వారికి జనాభా ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరు తుందన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని సమగ్ర సర్వేను జరిపిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పి.సుదర్శన్‌రెడ్డి పి.రాకేష్‌రెడ్డి, భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నిజామాబాద్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో గురువారం సాగునీటి శాఖ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం అయితే 14వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా రైతులు ఈ ప్రాజెక్టు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టును 1 టీఎంసీ కెపాసిటీతో నిర్మాణం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం 200 కోట్లతో నిర్మాణం చేపడుతున్నారని ఆయన తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణంతో పాటు కుడి, ఎడమల కాలువల నిర్మాణం కూడా చేపట్టాలన్నారు. భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీటిని అందించే విధంగా నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తనకు ఈ రిజర్వాయర్ ఒక కల అని ఆయన తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో నిజాంసాగర్ ద్వారా లక్ష ఎకరాలకు ప్రస్తుతం సాగునీరు అందుతుందన్నారు. ఇది పూర్తయితే మరో 14వేల ఎకరాలకు సాగునీరు అందనుందన్నారు. మొత్తం లక్షా 50వేల ఎకరాల సాగుభూమి ఈ నియోజకవర్గంలో ఉందని తెలిపారు. అధికారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా పనులు జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ, సాగునీటి శాఖ అధికారులు పాల్గొన్నారు.



నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



ఏర్గట్లలో బాలల దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఉమ్మడి జిల్లా అంతటా బాలల దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే లు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి నెహ్రూ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, అదనపు కలెక ర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్: దేశ భవిష్యత్తు పాఠశాలల్లోనే ఇమిడి ఉంటుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద కొడప్‌గల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు కమల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు నాగి రెడ్డి,మల్లప్పపటేల్, మొగులాగౌడ్, షైమద్, పండరి, శ్యామప్ప, చిప్ప మోహన్, ఇస్మాయిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మనీరుద్దీన్ ప్రసాద్, రాజశేఖర్, శ్రీనివాస్, విజయ్, ట్వింకిల్, నరేష్, గంగమోహన్, కోమలి పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని జడ్పీహెచ్ఎస్ బినోల పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

డొంకేశ్వర్: మండలంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మోపాల్:నిజామాబాద్ రూరల్ పరిధిలోని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్‌మాస్టర్ రామకృష్ణ, బాబురావు, ఉపాధ్యాయులు గోపాల్, జావిద్, విద్యాసాగర్, గంగాధర్, ఘనపురం దేవేందర్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్:బాలల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గురువారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మానికి సహకరించిన కరిపె రవీందర్, తోటరాజ శేఖర్‌లను ఎస్‌ఈ అభినందించారు. ఈ

నిజామాబాద్ అర్బన్:చిల్డ్రన్స్ డే సందర్భంగా నగరంలోని న్యాల్‌కల్ రోడ్ లోగల నలంద హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల అధ్యక్షుడు అట్లూరి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ఆహార పదార్థాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నంగునూరు ప్రకాశం, ఇంగు శ్రీనివాస్, ఇంగు నేహా, తది తరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: రామారెడ్డి మండల కేంద్రంలో నెహ్రూ దినోత్సవం, బాలల దినోత్సవం వేడుకలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్‌రావు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బోధన్ పట్టణంలోని పోస్టాఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, కౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, మీర్ నజీర్ అలీ, శ్రీకాంత్ గౌడ్, అబ్దుల్లా, జావీద్, మారుతీ మందిరం చైర్మన్ గుండెటి శంకర్, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, దాము, బొగ్గుల ప్రభాకర్, తలారి నవీన్, బ్యాటరీ బాబా, షైమద్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: బాలల దినోత్సవం సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు జవహరాల్‌లాల్ నెహ్రూ, ఫ్యాన్సీ డ్రెస్‌లలో వచ్చి అలరించారు. అదే విధంగా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి వివిధ రకాల వంటలు, తినుబండరాలను ప్రదర్శించారు.

మాక్లూర్: మండలంలోని మానిక్‌బండార్ శివారులో గల ఓస్కూల్‌లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మం లో పాఠశాల చైర్మన్,వైస్‌చైర్మన్,డైరెక్టర్‌లుఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్‌ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ షబాన గోహెర్, డైరెక్టర్ రఫీగోహెర్, ఉపాధ్యాయులు సవిత, సిందుర, సింధుజ, స్వప్న, ప్రసన్న, శ్రావణి, రోజా, సరిత, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లీగల్:విద్యార్థులు విద్యను అభ్యసించాలని, విద్య వికాసానికి తోడ్పడుతుందని బాలల న్యాయమండలి చైర్‌పర్సన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి కుష్బ ఉపాధ్యాయ్ అన్నారు.

భీమ్‌గల్: భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కుంట రమేష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు అనంత్‌రావు, యువజన జిల్లా ఉపాధ్యక్షుడు వాక షమేష్, యువజన మండల అధ్యక్షుడు అవినాష్, మహిళ అధ్యక్షురాలు కల్పన, సీనియర్ నాయకులు విక్రం, మాలవత్ రాములు, శివ, క్రాంతి, సునీల్, మనోజ్, అజాద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

రెంజల్: మండలంలోని పలు పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని, భారత రత్న చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నవీపేట: మండల కేంద్రంలోని ఓ పాఠశాలలో గురువారం స్టూడెంట్స్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్:దేశ తొలిప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతిని గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, గ్రంథా లయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి తదితరులు కాంగ్రెస్ భవన్‌లో నెహ్రూ చిత్రపటానికి అనంతరం నెహ్రూపార్క్‌లోని నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంభూపాల్, సంతోష్, రేవతి, సుభాష్ జాదవ్, ప్రమోద్, చంద్రకళ, ఉషా, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

భిక్కనూరు:మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో గురువారం దేశ తొలి ప్రధాని పండిత్ జవహార్ లాల్ నెహ్రూ జయంతిని గ్రామపంచాయతీలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.

తాడ్వాయి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బాన్సువాడ టౌన్: బాన్సువాడ పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సింగ్‌రావు, ఉపాధ్యాయులు , సిబ్బంది ఉన్నారు.

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని గోపాల్‌పేట మోడ ల్ స్కూల్‌లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక ఎస్సై మల్లారెడ్డి పాల్గొని పిల్లల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాంచన, పుష్పలత, అనూష, స్వప్న, రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమకొండ: మండల కేంద్రంలోని శ్రీ వాసవి స్కూల్‌లో బుధవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బొమ్మెర రవిందర్, రాంచంద్రం, నవిత, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న బాలికల వసతి గృహంలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కూడా బాలల దినోత్సవ వేడుకలను చిన్నారులతో ఘనంగా నిర్వహించారు.

గాంధారి:మండల కేంద్రంలో గురువారం నెహ్రూ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తూర్పురాజులు, మాజీ సర్పంచ్ సంజీవ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ లక్ష్మన్, లైన్‌రమేష్,బాలయ్య,రవి,శంకర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరులో నెహ్రూ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం



పాఠశాలలో బాలల దినోత్సవ సంబరాలు జరుపుతున్న దృశ్యం



గోపాల్‌పేట మోడల్ స్కూల్‌లో..

రంగు మారిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందొద్దు

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



కోటగిరిలో రంగు మారిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

కోటగిరి,నవంబరు14(ఆంధ్రజ్యోతి): రంగు మారిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఉన్నతాధికారుల చర్చించి రైతులకు న్యాయం చేస్తామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో హామీ ఇచ్చారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం రంగు మారిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. మార్కెట్ కమిటీ ఆవరణలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ రంగు మారిన ధాన్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అకాల వర్షంతో ధాన్యం రంగు మారిందని రైతులు వివరించారు. తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను జిల్లా కలెక్టర్‌కు వివరిస్తానని సబ్ కలెక్టర్ రైతులకు తెలిపారు. అలాగే రైస్ మిల్లర్లకు సైతం ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, మాజీ జడ్పీటీసీ శంకర్ ఉన్నారు.

గోసంగి కులస్తులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): గోసంగి కులానికి సంబంధం లేని బెడ, బుడగ, జంగల కులాలకు చెందిన వారు గత 30ఏళ్ల నుంచి గోసంగి కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని నిజమైన గోసంగిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా న్యాయం చేయాలని గురువారం గోసంగి జిల్లా అధ్యక్షులు సుంకరిపల్లి సాయన్న ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 నుంచి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని, రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ డీఎల్ ఎస్సీ కమిటీ ఏర్పాటు చేస్తూ అడిషనల్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఆర్డీవో, ఎమ్మార్వోల పరిశీలన జరుగుతున్నందున తొందరగా నివేదిక కలెక్టర్‌కు ఇవ్వాలని, జిల్లాలోని ఆర్డీవోలను కోరడం జరిగిందన్నారు. బోధన్ డివిజన్ పరిధిలోని నవీపేట్ మండలం హనుమాన్ ఫారంలోనే గోసంగి కులస్తులు ఉన్నారని వీరిని మాత్రమే కుల గణనలో గోసంగిలుగా రాయాలని ఇన్ని రోజులుగా గోసంగిలుగా చెలామణి అయిన రాకాసిపేట్ గోసం బస్తీ, బోధన్ మండలం నాగన్‌పల్లి, బెల్లాల్, ఎడపల్లి, వర్ని మండలంలోని హుమ్నాపూర్, చందూర్ మండలంలోని చందూర్, గోపూర్, రెంజల్ మండలంలోని సాటాపూర్, నవీపేట మండలంలోని మోకన్‌పల్లి, జలాల్‌పూర్, రాంపూర్, లంగ్డాపూర్, అబ్బాపూర్ గ్రామాలలో ఉన్న వారు గోసంగి కులస్థులు కారని ఆరోపించారు. వీరు బెడ, బుడగ, జంగం కులస్థులు అని వీరిని కుల గణనలో బెడ, బుడగ, జంగం కులస్థులుగా రాయాలని అధికారులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెపూల సాయి చరణ్, ప్రధాన కార్యదర్శి మోహన్, కోశాధికారి ధర్మపురి, కార్యదర్శి వెంకటేష్, నర్సయ్య, మల్లేష్, శశి కుమార్ పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన మృతదేహం

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అమ్దాపూర్ వాసి మృతదేహం గురువారం స్వగ్రామానికి చేరుకుంది. బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట హరికృష్ణ(38)అనే వ్యక్తి దుబాయ్‌లో పని నిమిత్తం వెళ్లి వారం రోజుల లోపే అక్కడ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ ఘటన విదితమే. గ్రామ పెద్దలు సిర్ప సుదర్శన్ దుబాయ్‌లోని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి మృతదేహాన్ని గురువారం అమ్దాపూర్ గ్రామానికి రప్పించారు. పరాయి దేశానికి పని కోసం వెళ్లిన భర్త ఇక్కడ నుండి వెళ్లిన వారం రోజుల లోపే మృతి చెందగా నేడు గ్రామానికి మృతదేహం రావడంతో మృతుడి భార్య కృష్ణవేణి, ఇద్దరు పిల్లలు రోదనలు గ్రామస్థులందరిని కంటతడి పెట్టించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపెద్దలు, గ్రామస్థులు కోరుతున్నారు. గురువారం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ట్రాన్స్ ఫార్మర్ల కాయిల్స్ చోరీ

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని అమ్దాపూర్, ఏరాజ్‌పల్లి గ్రామాలలోని పంట పొలాలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగిందని పంట పొలాల రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని రూరల్ ఎస్‌ఐ మచ్చేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలోని సీసీ ఫుటేజ్ ద్వారా అన్ని కోణాల్లో విచారణ జరిపి పట్టుకుంటామని హామీ ఇచ్చారు.

వే బిల్లులను పరిశీలించిన తహసీల్దార్

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని సిద్దాపూర్, కల్దుర్కి, ఖండ్‌గావ్ మంజీర నుండి ఇసుకకు అనుమతులు ఇవ్వగా గురువారం బోధన్ మండల తహసీల్దార్ విఠల్, కల్దుర్కి గ్రామ శివారులో ఇసుక అక్రమ రవాణా జరగకుండా స్వయాన తానే ట్రాక్టర్లను ఆపి వే బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

కోటగిరి,నవంబరు14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వర్గీకరణ అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోచీరాం, మారుతి, యాదవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై అవగాహన సదస్సు

డొంకేశ్వర్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలో ఆయిల్ పాం సాగు చేస్తున్న వివిధ గ్రామాకు చెందిన రైతులకు నూత్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రీ యూనిక్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్‌పాం సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్‌పాం తోట సాగు చేస్తున్నప్పటి నుంచి 30వేల వరకు పూతను తొలగించాలని సూచించారు. ఆయిల్‌పాం మొక్కల చుట్టు కలుపు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌పాం మార్కెట్‌లో ఒక టన్ను ధర రూ.19144ఉందని, 2022-23సంవత్సరంలో ఆయిల్ పాం సాగు చేసిన రైతులు 2025 సంవత్సరం నాటికి దిగుబడి వస్తుందని అన్నారు. డిసెంబరు నెలలో రైతులకు అందుబాటులో గెలల సేకరణ కేంద్రాన్ని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ రోహిత్, హార్టికల్చర్ ఆఫీసర్ సంధ్యారాణి, క్లస్టర్ అధికారి నిఖిల్, రైతులు దేగాం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

లింబాద్రిగుట్టపై వసతుల కల్పనలో విఫలం



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి

బీమ్‌గల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీలింబాద్రి గుట్టపై వసతుల కల్పనలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి విఫలమయ్యాడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పవిత్ర పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై సౌకర్యాలు కల్పించలేక నామ మాత్రం రోడ్డు పోసి అభివృద్ధి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

రుద్రూర్‌లో ఉపాధ్యాయుల నిరసన

కోటగిరి,నవంబరు14(ఆంధ్రజ్యోతి): రుద్రూర్ మండలంలోని అంబం మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు గురువారం 1వ తేదిన తమ వేతనాలు చెల్లించాలంటూ నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదిన తమ వేతనాలను 010 అకౌంట్ ద్వారా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బీర్కూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీరా పూర్ గ్రామంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. వీరాపూర్‌కు చెందిన 23ఏళ్ల యువకుడికి, మెండో రా మండలం దూద్గాన్‌కు చెందిన 14ఏళ్ల బాలికతో పెద్దలు వివాహం నిశ్చయించారు. గురువారం వీరాపూర్‌లో వివాహం జరుగుతుండగా కొందరు వ్యక్తులు 1098 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి బాల్య వివాహం గురించి సమాచారం అందించారు. దీంతో బాలల పరిరక్షణ అధికారులు, ఐసీడీఎస్, రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడికి చేరుకున్నారు. జరగబోతున్న పెళ్లిని నిలిపివేశారు. అనంతరం అధికారులు ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను కామారెడ్డి బాలల సంక్షేమ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు స్రవంతి, మోహన్, సీడీపీవో సౌభాగ్య, సూపర్ వైజర్ సుమలత, ఆర్ఐ పూల్‌సింగ్ తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

రెంజల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన హరితకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును గురువారం మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూపల్లి గ్రామానికి చెందిన హరిత అనారోగ్యానికి గురవ్వడంతో వైద్య ఖర్చుల నిమిత్తం 9వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించడం జరిగిందని, చెక్కు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి, జావీదోద్దీన్, హాజీ ఖాన్, షబ్బీర్, సల్మాన్ తదితరులున్నారు.

రామాలయంలో కార్తీక దీపోత్సవం

నవీపేట,నవంబరు14(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయంలో గురువారం రాత్రి కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మహిళలు ఒక్కొకరు 33దీపాల చొప్పున ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎస్సారెస్పీలో నెహ్రూ, విద్యాసాగర్‌రావు జయంతి



నెహ్రూ, విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

మెండోర, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై పండిత్ జవహర్ లాల్‌నెహ్రూ, విద్యాసాగర్‌రావు జయంతి వేడుకలను ప్రాజెక్టు అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుపై నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇరిగేషన్ కార్యాలయం వద్ద నెహ్రూ, విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రాజెక్టు అధికారులు మాట్లాడుతూ నెహ్రూ 1963లో పోచంపాడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన రోజు అభివర్ణించిన విధంగా నేడు ఎస్సారెస్పీ జలాశయం ఉత్తర తెలంగాణకు ఆధునిక దేవాలయంగా మారిందని కొనియాడారు. అలాగే విద్యాసాగర్‌రావు సాగునీటి రంగంలో చేసిన సేవలు గుర్తు చేశారు. వీరిద్దరికి శ్రీరాంసాగర్‌ప్రాజెక్టు ఉద్యోగులు జీవితాంతం రుణపడి ఉండాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు గణేష్, సుకుమార్, ఈఎస్ఈ లాల్‌సింగ్, ఏఈఈలు మాణిక్యం, పవన్, రాహుల్, కొండ వంశీ, శ్యాం, జునీడ్, టీవో రాజారెడ్డి, పాల్గొన్నారు.

సొసైటీల్లో సహకార వారోత్సవాలు



ఏర్గట్లలో జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య

ఏర్గట్ల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు తాళ్లరాంపూర్ సొసైటీల్లో సహకార వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా సొసైటీల్లో జెండాను చైర్మన్‌లు బర్మ చిన్న నర్సయ్య, పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ దృక్పథాన్ని సహకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల, తాళ్లరాంపూర్ సొసైటీ డైరెక్టర్‌లు, కార్యదర్శులు గణేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ సొసైటీ, వేంపల్లి సొసైటీ, రెంజర్ల సొసైటీలలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సొసైటీ చైర్మన్‌లు సహకార జెండాను ఆవిష్కరించి సహకార పాటను ఆలపించి ప్రతిజ్ఞ చేశారు. సహకార సంఘాలను పరస్పర సహకారంతో ప్రగతి సాధ్యమవుతుందని, సహకార స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే అసాధ్యమనేది ఉండదని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సహకార సంఘాలకు శ్రీకారం చుట్టిందని, సంఘాల అభివృద్ధి ప్రభుత్వం సహకారిస్తుందని, సంఘాల రైతులలో సభ్యులుగా చేరాలని తమ సహకార సంఘాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ సొసైటీ చైర్మన్ నాగులపల్లి సూరజ్, రెంజర్ల సొసైటీచైర్మన్ కోమటిశెట్టి గంగాధర్, వేంపల్లి సొసైటీచైర్మన్ జక్క రాజేశ్వర్, ఆయా సొసైటీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వేంపల్లి చైర్మన్ గడ్డం అశోక్‌రెడ్డి సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, సహకార సంఘ డైరెక్టర్‌లు మిపాల్‌రెడ్డి, ముత్యాల లక్ష్మణ్, సహకార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

డొంకేశ్వర్, నవంబర్14(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యుల నుంచి జడ్పీటీసీ, చైర్మన్ వరకు అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెట్టి గంగాధర్ అన్నారు. గురువారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎన్నికల గురించి వివిధ అంశాలపై చర్చించారు. కార్యకర్తలు, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇస్తానన్న హామీలపై బీజేపీ కార్యకర్తలు పోరాటం చ ఏయాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు సురేందర్, మాజీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్, ప్రధానకార్యదర్శి మురళీ, కార్యవర్గ సభ్యులు సాగర్, మహేందర్‌గౌడ్, బాలన్న, నర్సయ్య, చంద్రాస్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, భూమన్న, ముత్యం, తదితరులు ఉన్నారు.

ఆటో బోల్తా.. ఒకరి మృతి



మృతి చెందిన అలీ సాహెబ్

ఏర్గట్ల,నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్లరాంపూర్ ఒడ్డెర కాలనీ వద్ద ఆటో బోల్తాపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరా ల్లోకి వెళితే నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామా నికి చెందిన అలీ సాహెబ్ (60) ప్రస్తుతం నిజామాబాద్‌లో నివాస ముంటున్నారు. నిజామబాద్ నుంచి ఏర్గట్లకు కుటుంబ సభ్యులతో వచ్చి ఏర్గట్ల నుంచి తాళ్లరాంపూర్‌లో జరిగే ఓ వివాహానికి హాజరయ్యే క్రమం లో ఆటోలో వెళుతుండగా తాళ్ళరాంపూర్ ఒడ్డెర కాలనీ వద్ద ఆటో డ్రై వర్ వేగంగా నడపటంతో అదుపు తప్పి ఆటో బోల్తా కొట్టడంతో పలు వురికి గాయాలు కాగా ఆర్మూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అందులో అలీ సాహెబ్ మృతి చెందినట్లు ఎఎస్సై లక్ష్మణ్ నాయక్ తెలి పారు. మృతుడి భార్య మొగుల బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కలిగోట్, తొర్లికొండ విద్యార్థుల ఎంపిక

జక్రాన్‌పల్లి నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-14 బాలబాలికల వాలీబాల్ పోటీలకు తొర్లికొండ, కలిగోట్ గ్రామాల జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు గంగామోహన్, యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కలిగోట్ పాఠశాలలో చదువుకుంటున్న టి.రాము, ఎం. సాన్విక, తొర్లికొండ పాఠశాలలో చదువుకుంటున్న బి.రాజులు ఎంపికయ్యారన్నారు. మెదక్ జిల్లా చేగుంట ఆదర్శ పాఠశాలలో ఈనెల 16నుంచి 18వ తేదీ వరకు 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో తొర్లికొండ విద్యార్థి బి.రాజు, కలిగోట విద్యార్థి ఎం.సాన్విక, పి.రాము పాల్గొంటారని వ్యాయమ తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన సాన్విక, టి.రాము, బి.రాజును ఎంఈవో శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలిగోట పాఠశాల అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సువర్ణ, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమచారి అభినందించారు.

ఘనంగా బీమన్నదేవుని ఉత్సవాలు

ఆర్మూర్‌రూరల్, నవంబర్14(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో గురువారం బీమన్నదేవుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బీమన్నదేవుని గదాలను(దేవుని ప్రతిమ)లను చేపూర్ నుంచి నాగాపూర్ శివారులోని గోదావరి శివారులోకి వెళ్ళి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దేవతమూర్తును గ్రామానికి తీసుకువచ్చి భీమన్న ఆలయంలో ఉంచారు. అంతకు ముందు ఆదివాసి నాయకపోడు సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలిరాగా మహిళల మంగళహారతులు, యువకులు బాణసంచకాలుస్తూ గ్రామంలో దేవతమూర్తులను ఊరేగించారు. శుక్రవారం దేవుని కళ్యాణం, సత్యనారాయణ వ్రతాలు, అనంతరం యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కప్పలవాగు నుంచి తరలించి నిల్వ చేసిన ఇసుక

ఫోకస్

బడా భీమ్‌గల్‌లో.. ఇసుక డంపులు!



- వే బిల్లుల ముసుగులో అక్రమ ఇసుక రవాణా
- దర్జాగా సాగుతున్న దందా
- అక్రమ వ్యాపారానికి ఓ ప్రజాప్రతినిధి అండదండలు
- మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీసు అధికారులు

భీమ్‌గల్ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామంలోని కప్పలవాగు నుంచి విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక రవాణా సాగుతోంది. రెవెన్యూ అధికారులు ప్రతీ బుధవారం, శుక్రవారం అక్కడ ఇసుక పాయింట్‌ను ఏర్పాటు ఇస్తారు. వే బిల్లులు 50 ఉంటే అక్కడ ఉన్న రెవెన్యూ అధికారిని మచ్చిక చేసుకొని 300 నుంచి 400 ట్రిప్పుల ఇసుకను అక్రమంగా డంప్ చేస్తారు. ఇసుక మాఫియా వేబిల్లుల ముసుగులో విచ్చలవిడిగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ గ్రామ శివారులో ఇసుకను డంప్ చేసి అర్ధరాత్రి లారీల్లో టిప్పర్‌లలో ఇసుకను ఆర్మూర్, నిజామాబాద్‌కు తరలిస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఇదంత రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అని పలువురి గుసగుసలు విన్పిస్తున్నాయి. గురువారం 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో సుమారు అక్కడక్కడ సుమారు 200 ట్రిప్పుల ఇసుక డంప్‌లను గుర్తించారు. ఈ అక్రమ ఇసుక రవాణాకు బాల్కొండ నియోజకవర్గంలోని ఓ ప్రజాప్రతినిధి అండదండలు ఉన్నాయని ఆయన అనుచరులే ఈ దందా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వమే ఇసుకను అధికారికంగా గ్రామాల వారీగా వేలం వేసి సరఫరా చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరడమే కాకుండా ప్రజలకు తక్కువ ధరకే ఇసుక లభించే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈవైపుగా ఆలోచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక డంప్‌లను సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు



• మహమ్మద్ షబ్బీర్, తహసీల్దార్

మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. బడాభీమ్‌గల్ గ్రామంలో అక్రమంగా డంప్ చేసిన ఇసుక మా దృష్టికి రాలేదు. కుటుంబ సర్వే కార్యక్రమంలో బీజీగా ఉన్నాను. రాత్రి పూట అక్రమ ఇసుక రవాణాపై దృష్టి పెట్టాలని భీమ్‌గల్ పోలీస్‌లకు సమాచారం ఇస్తాం. అక్రమ డంప్‌లను సీజ్ చేసి అవి ఎవరివో గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.

భక్తి



డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పండితులు

నింబాచల లక్ష్మీనర్సింహునికి ఉయ్యాల సేవ

• సీతానగరిపై డోలా సేవ, పరవశించిన భక్తజనం



లింబాచల లక్ష్మీనర్సింహ స్వామి ప్రతిమ



డోలసేవ కోసం ఏర్పాటు చేసిన సీతానగరిపై నాలుగు స్తంభాల రాతి మండపం

భీమ్‌గల్, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై కొనసాగుతున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజు సీతానగరిపై ఆలయ పండితులు డోల సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మధుర ఘట్టాన్ని తిలకించిన భక్తులను ఆనంద పరవశంలో మునిగితేలారు. స్వామివారి ఆలయానికి పశ్చిమ వైపున ఉన్న జోడు లింగములకు వెళ్లేదారి ఉన్న సీతానగరిలో గల నాలుగు స్తంబాల రాతి మందిరంలో డోలా సేవా చేపట్టారు. శ్రీలక్ష్మీనర్సింహ ఉత్సవమూర్తులను పల్లకీలో వేద మంత్రోచ్చరణాల మధ్య బాజభజంత్రిలు, మేళ తాళాలతో సీతానగరిలోని మండపానికి తీసుకువచ్చి డోల సేవను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ పరవశంతో మునిగిపోయారు. తిరుగు ప్రయాణంలో జోడు లింగాలకు ఎదురుగా నిలిపి శ్రీ లక్ష్మీనర్సింహని నుంచి జోడు లింగల దర్శనం చేసుకున్నారు.

నేడు లింబాద్రిగుట్ట జాతర

లింబాద్రిగుట్టపై కొనసాగుతున్న శ్రీనింబాచల నర్సింహుని బ్రహ్మోత్సవాలు కార్తిక పౌర్ణమి సందర్భంగా జాతర నిర్వహించనున్నట్లు ఆలయ దర్మకర్త నంబి వంశస్థులు తెలిపారు. మధ్యాహ్నం రతభ్రమణ కార్యక్రమం చేపడుతున్నట్టు వారు తెలిపారు. జాతర సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురు సీఐలు, 12మంది ఎస్సైలు, 300 మంది కానిస్టేబుళ్లు, హోంగార్డుల ఆధ్వర్యంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేసినట్టు భీమ్‌గల్ సీఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఇందుకు గుట్టపై ఆరు అవుట్ పోస్టులు ఏర్పాటుచేశామని ఆయన తెలిపారు.



డోల సేవను తిలకిస్తున్న భక్తులు

ఇందిరమ్మ ఇళ్లపై పేదల ఆశలు!



మద్నూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. త్వరలో తమ సొంతింటి కల నెరవేరబోతుందంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సొంత స్థలం ఉండి ఇప్పటివరకు ఇల్లు నిర్మించుకోలేకపోయిన వారికి మొదటి విడతలో ఇందిరమ్మ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని మంత్రి ప్రకటించడంతో వారిలో ఆశలు చిగురించాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ పథకం కింద పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ఆ మేరకు దరఖాస్తులు కూడా స్వీకరించారు. అర్హులైన వారిని ఎంపిక చేసి ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించింది. కాని తొమ్మిది నెలలుగా దీనిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో దరఖాస్తుదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూశారు. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి ఇందిరమ్మ ఇల్లు 400 చదరపు అడుగులలో ఇల్లు నిర్మించుకోవడానికి గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి నాలుగు విడతల్లో ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించడంతో దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. పునాది నిర్మాణం పూర్తి కాగానే రూ. లక్ష, లెంటల్ లెవల్‌కు చేరగానే రూ. 1.25 లక్షలు, స్లాబ్ వేశాక రూ.1.75 లక్షలు, గృహ ప్రవేశం సమయంలో మిగిలిన లక్ష రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. అదే విధంగా పేదల్లో బహు పేదలను లబ్దిదారులుగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేస్తామని, ఇంటిని ఇంటి యజమానురాలి పేరుని మంజూరు చేస్తామని స్పష్టంచేశారు. మంత్రి ప్రకటనతో గ్రామీణ ప్రాంతాలలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విన్నర్‌గా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న విద్యాధికారులు

వేల్పూర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని ఓడిన వారు గెలుపు కోసం ప్రయత్నించాలని మండల విద్యాధికారిణి రేణుక అన్నారు. మండలంలోని మోతె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన మండలస్థాయి అంతర్ పాఠశాల క్రీడోత్సవాలు గురువారం రాత్రి ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానోత్సవానికి రేణుక మండల విద్యాధికారిణి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్య రంగంలో బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయన్నారు. క్రీడలతో అన్నివిధాలా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.

వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలలో విజేతలు


వాలీబాల్ సబ్‌జునియర్ అండర్ -14 బాలుర విభాగంలో జడ్పీహెచ్ఎస్ పడిగల్ విన్నర్, అంక్సాపూర్ రన్నర్‌గా, పచ్చలనడ్కుడ ద్వితీయ, సబ్‌జూనియర్ బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎస్ రామన్నపేట్ విన్నర్‌గా, మోతె రన్నర్‌గా, కుకునూర్ తృతీయస్థానంలో నిలిచాయి. వాలీబాల్ జూనియర్ బాలుర విభాగంలో వేల్పూర్ విన్నర్, పడిగెల రన్నర్, మోతె తృతీయ, జూనియర్ బాలికల విభాగంలో కుకునూర్ విన్నర్, లక్కోర రన్నర్‌గా, పచ్చలనడ్కుడ తృతీయ స్థానంలో నిలిచాయి. ఖోఖో సబ్‌జూనియర్ బాలుర విభాగంలో వేల్పూర్ విన్నర్, పచ్చలనడ్కుడ రన్నర్‌గా, అంక్సాపూర్ తృతీయస్థానంలో నిలువగా, సబ్‌జూనియర్‌బ బాలికల విభాగంలో పచ్చలనడ్కుడ విన్నర్‌గా, అంక్సాపూర్ రన్నర్‌గా, వేల్పూర్ తృతీయ స్థానంలో నిలిచాయి. ఖోఖో జూనియర్ బాలుర విభాగంలో పచ్చలనడ్కుడ విన్నర్‌గా, వేల్పూర్ రన్నర్‌గా, అంక్సాపూర్ తృతీయ స్థానంలో నిలువగా, జూనియర్ ఖోఖో బాలికల విభాగంలో పచ్చలనడ్కుడ విన్నర్‌గా, అంక్సాపూర్ రన్నర్‌గా, వేల్పూర్ తృతీయస్థానంలో నిలిచాయి. ఖోఖో జూనియర్ బాలుర విభాగంలో పచ్చలనడ్కుడ విన్నర్, వేల్పూర్ రన్నర్‌గా, అంక్సాపూర్ తృతీయస్థానంలో నిలువగా, జూనియర్ బాలికల విభాగంలో పచ్చలనడ్కుడ విన్నర్, అంక్సాపూర్ రన్నర్‌గా, వే ల్పూర్ తృతీయస్థానంలో నిలిచాయి. కబడ్డీ సబ్‌జూనియర్ బాలుర విభాగంలో పడిగెల విన్నర్, మోతె రన్నర్‌గా, వేల్పూర్ తృతీయ స్థానంలో నిలువగా కబడ్డీ సబ్‌జూనియర్ బాలికల విభాగంలో వేల్పూర్ విన్నర్, పచ్చలనడ్కుడ రన్నర్‌గా, అంక్సాపూర్ తృతీయస్థానం, కబడ్డీ సబ్‌జూనియర్ బాలుర విభాగంలో పడిగెల విన్నర్‌గా, వేల్పూర్ రన్నర్‌గా, మోతె తృతీయస్థానంలో నిలిచాయి. కబడ్డీ జూనియర్ బాలికల విభాగంలో కుకునూర్ విన్నర్, రామన్నపేట్ రన్నర్‌గా, వేల్పూర్ తృతీయస్థానంలో నిలిచాయి.

యునాని ఆసుపత్రి

తెరుచుకునేనా?

» రోగులకు అందని యునాని వైద్యసేవలు » కనిపించని వైద్యాధికారులు » సరఫరా అయ్యే మందులూ మాయమవుతున్న వైనం

ఆంధ్రజ్యోతి పరిశీలన



మూతబడిన అచ్చంపేటలోని యునాని ఆసుపత్రి

మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన యునాని ఆసుపత్రి ఇదే..



నిజాంసాగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామంలో ఉన్న యునాని వైద్యశాల వైద్యసేవలు అందించేవారు లేక మూతబడింది. దీంతో యునాని వైద్యం కోసం వచ్చే రోగులు నిరాశకు గురవుతున్నారు. ఏళ్ళ కిందట ఏర్పాటు చేసిన యునాని వైద్యశాల రోగులకు సేవలు అందించకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అచ్చంపేట గ్రామంలో నీటి పారుదల శాఖ క్వార్టర్లలో అప్పటి ప్రభుత్వాలు, పాలకులు యునాని వైద్యశాలను ఏర్పాటు చేశారు. దాదాపు పాతికేళ్ల పాటు వైద్య సేవలు అందించిన యునాని వైద్యం ప్రస్తుతం వైద్యాన్ని అందించకలేకపోతున్నారు. ఇక్కడ పని చేసే వైద్యాధికారులు అడ్రస్ లేకుండా పోయారు. ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నా అధికారులు, పాలకులు చూపీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2013 వరకు అధికారం చేపట్టింది. అప్పట్లో నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమంత్ షిండే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రులను మెరుగుపరిచి గ్రామాల ప్రజలకు యునాని వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా పలుమార్లు ఆసుపత్రులను సందర్శించిన యునాని వైద్యం చేసే అధికారులు ఎక్కడ ఉన్నారో తెలియకపోవడం పట్ల ఉన్న యునాని ఆసుపత్రికి మండల కేంద్రానికి తరలించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రంలో యునాని వైద్యశాలను లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఆ భవనం నిరుపయోగంగా ఉండటం విశేషం. ఈ ఆసుపత్రికి కేటాయించిన సిబ్బంది ఎక్కడ పని చేస్తున్నారు అనే విషయం ఎవరికి తెలియదు. ఆసుపత్రికి వచ్చ రోగులు నిరాశ పడుతూనే ఉన్నారు. వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులు వెనుదిరిగిపోతున్నారు. మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టిన యునాని వైద్యశాల నిర్మాణం చేసి ప్రారంభ స్థలానికి ముస్తాబు చేసిన పాలకులు యునాని ఆసుపత్రికి ప్రారంభించలేకపోయారు. మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న యునాని ఆసుపత్రి నిరుపయోగంగా దర్శనమిస్తుంది. అచ్చంపేటలో ఉన్న ఆసుపత్రి ఎన్నడూ కూడా తెర్చుకోలేకపోయింది. సిబ్బంది ఎక్కడ ఉంటారని తెలియటం లేదు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆసుపత్రిని మండల కేంద్రానికి తరలించి యునాని వైద్య సేవలు అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయ అభివృద్ధికి కట్టుబడి ఉందని అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించి జిల్లా వ్యాప్తంగా శాఖ గ్రంథాలయాలతో పాటు జిల్లా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి,ఉపగ్రంథపాలకులు రాజరెడ్డి, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి మారుతి న్యూ డిజైర్ కారు



సుజీకి డిజైర్ కారును ఆవిష్కరిస్తున్న నగర మేయర్

నిజామాబాద్ అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):వాహన తయారీ దిగ్గజం మారుతి సుజికి, ఆల్ ఇండియా నెంబర్ వన్ డీలర్ వరుణ్ మోటార్స్‌లో న్యూ డాజ్లింగ్ డిజైర్ కారును గురువారం నగర మేయర్ దండు నీతూకిరణ్ ఆవిష్కరించారు. మొదటి మూడు కార్లను నీరడి గంగరాజు, వివేక్, మారుతిలకు అందజేశారు. డిజైర్ ఒక ఐకాన్ బ్రాండ్ అని ఇప్పటి వరకు 27లక్షలకు పైగా సంతోషకరమైన కస్టమర్ల ప్రేమను డిజైర్ పొందిందని వరుణ్ మోటార్స్ జనరల్ మేనేజర్ ఎస్.వి.రమణగుప్త తెలిపారు. కొత్త ఫోర్త్ జనరేషన్ డిజైర్ సరికొత్త జెడ్ సిరీస్ జైజ్ ఇంజన్‌తో వస్తుందని వివిధ వేరియంట్లలో, సీఎన్‌జి మైలేజీని సరికొత్త ఫ్యూచర్స్‌తో ఈ వాహనం నేటి తరానికి అనుగుణంగా రూపొందించడం జరిగిందన్నారు. ఎల్ఈడి క్రిస్టల్ విజన్ హెడ్ ల్యాంప్స్, సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, స్మార్ట్ ప్లే ప్రోప్లస్, కొత్త సస్పెన్షన్ సెటప్, వైర్‌లెస్ చార్జర్, ఎలక్ట్రానిక్ సన్‌రూఫ్ కలిగి ఉన్న ఈ వాహనం ప్రారంభ ధర 6లక్షల 78వేల నుంచి 9లక్షల 68వేల వరకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎండల సుమన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్‌లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని గురువారం 108జంటలతో ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతం కన్నుల పండువగా కొనసాగింది. వేద పండితులు గణేష్ మహరాజ్, సంతోష్ మహరాజ్ మంత్రోచ్చరణల మధ్య సత్యనారాయణ వ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, ఈవో రాములు, భక్తులు పాల్గొన్నారు.

● నేడు లక్ష దీపార్చన

బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం లక్ష దీపార్చన కార్యక్రమం నిర్వహించబడుతుందని శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, ఈవో రాములు తెలిపారు. సాయంత్రం 6:30గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు అమెచ్యూర్ తైక్వాండో అసోసియేషన్ క్రీడాకారులు 24 మంది ఎంపికయ్యారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కోచ్ మనోజ్‌కుమార్ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 16 నుంచి 17 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగనున్నాయి. ఎంపికైన క్రీడాకారులను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బొబ్బిలి నర్సయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దారి మళ్లింపు

మాక్లూర్, నవంబర్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడిపల్లి వద్ద రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనులు ప్రారంభమైన దృష్ట్యా వాహనదారులు ఇట్టి సూచనలు పాటించాలని మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నుంచి ఆర్మూర్ వెళ్ళే భారీ వాహనాలు డిచ్‌పల్లి హైవే నుంచి చేరుకోవాలని, అలాగే ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వచ్చే భారీ వాహనాలు డిచ్‌పల్లి హైవేపై నుంచి నిజామాబాద్ నగరానికి చేరుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులు మాత్రం ఆర్మూర్ వెళ్లడానికి చిన్నాపూర్, కల్లెడి, ఆలూర్ గ్రామాల మీదుగా ఆర్మూర్ చేరుకోవాలని, అలాగే ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులు యదావిధిగా నిజామాబాద్ చేరుకోవాలన్నారు.వాహనదారులు ఇట్టి విషయాన్ని గమనిస్తూ ప్రయాణికులు పైసూచించిన విధంగా వెళ్లాలని కోరారు.

వాహనదారులకు అవగాహన

ఆర్మూర్‌టౌన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తాలో లయన్స్‌క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో గురువారం వాహనదారులకు అవగాహన కల్పించారు. కారులో ప్రయాణించే వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ఓడి రమేష్, ఎస్సై రఘునాథ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, సభ్యులు నర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం: జూపల్లి

ఎడపల్లి, నవంబరు14(ఆంధ్రజ్యోతి): రైతుల శ్రేయస్సు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకు వచ్చిన వరిధాన్యాన్ని, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒకటి ఒకటిగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు కొరకు అవుటర్ రింగ్ రోడ్డును ప్రైవేటు వ్యక్తులకు 7వేల కోట్లకు 35 సంవత్సరాలకు లీజుకు ఇచ్చి ఎన్నికల సమయంలో 6వేల కోట్ల రైతుబంధు వేసిందని, ఆవుటర్ రింగురోడ్డు వల్ల ప్రభుత్వానికి 40వేల కోట్ల ఆదాయం వచ్చేదని, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే వాటిని లీజుకు ఇచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిందన్నారు. 70సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు 60వేల కోట్ల అప్పు చేస్తే 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం 8లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. దీనికి గాను 600 కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో రైతుబంధు బడానేతలకు, గుట్టలు, పడావు భూములకు 25వేల కోట్ల రూపాయలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ కొనుగోళ్ళ ద్వారా సన్న రకాలకు 2300 రూపాయలతోపాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందన్నారు. దొడ్డు రకానికి 2320 రూపాయల మద్దతు ధర అందిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత రైస్‌మిల్లు తరుగు పేరిట రైతులను దగా చేసిందన్నారు. ఇప్పుడు అలా కాకుండా వరి ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతుకు ఎన్ని సంచులు, ఎన్ని క్వింటాళ్ళ వడ్లు తీసుకొన్నామో రశీదు ఇచ్చిన తరువాతనే లారీలలో లోడు చేయాలని సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ నియోజకవర్గ ప్రాంతంలో రైతుల ముందుగానే వరినాట్లు వేస్తారని పెద్ద రైతులు పచ్చి ధాన్యాన్ని గ్రామాలలోకి వచ్చి కొనే వ్యాపారులకు అమ్ముతారని ఆయన అన్నారు. చిన్న, సన్నకారు రైతులు మాత్రం కొనుగోలు కేంద్రానికి వారు పండించిన వరి ధాన్యాన్ని తీసుకు వస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్లా రాంమోహన్, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

● ధాన్యం కొనుగోళ్లపై మంత్రి సమీక్ష

నిజామాబాద్ అర్బన్: లెవి సేకరణ, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం సాయంత్రం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని స్టేట్ ఛాంబర్‌లో ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తదితరులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల తీరు తెన్నులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎవరు ఏ విషయంలోనూ ప్రశ్నించే పరిస్థితి తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు జరపాలని రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలపాలని మంత్రి సూచించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, రాష్ట్ర సహకార సంఘాల లిమిటెడ్ చైర్మన్ మోహన్‌రెడ్డి, మార్కెట్‌కమిటీచైర్మన్,గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి,

ఆర్మూర్‌రూరల్: అధికారం కోల్పోయమన్న నిరాశలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు మానుకోవాలని జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపెల్లి కృష్ణరావు అన్నారు. గురువారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్ళలో రైతులకు మేలు చేయని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడెందుకు గగ్గోలు పెడుతున్నారని ప్రశ్నించారు. పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.. రైతు భరోసా ఇవ్వడంలో జాప్యమైన మాట వాస్తమేనని, గతంలో గుట్టలకు, కోటిశ్వరులకు, అనర్హులకు ఇచ్చి 25వేల కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును దారదత్తం చేశారని తాము పకడ్బందీగా అర్హులైన వారికే ఇస్తున్నామన్నారు. రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకు కక్కుర్తిపడి అమ్మేసి రైతు బంధు ఇచ్చారని, తాము ఏమి విక్రయించకుండానే రైతులకు రైతు భరోసా, ఇతర పథకాలను అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్యశ్రీనివాస్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు వినయ్‌రెడ్డి, ముత్యాల సునీల్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

మంత్రి పర్యటనలో ప్రొటోకాల్ వివాదం

జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపెల్లి కృష్ణరావు ఆర్మూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఫోటోలు లేకపోవడంతో బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ విషయమై కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. సొసైటీ చైర్మన్ బోజారెడ్డి, డైరెక్టర్‌లు, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం జరగగా, కొందరు ఫ్లెక్సీలను చింపివేశారు. పరిస్థితి ఉధృతంగా మారుతున్న సమయంలో అడినల్ డీసీపీ బస్వారెడ్డి, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఇరువర్గాలకు నచ్చజెప్పి శాంతింపజేశారు.

డిచ్‌పల్లి:రాష్ట్రంలో గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ.8 లక్షల కోట్లు అప్పులు చేసిందని వడ్డీ రూపంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి నెల రూ.6వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తుందని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి లో రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి స్థితిగతులను రైతులను అడిగితెలుసు కొని విలేకర్ల తో మాట్లాడారు.

● ఇంటింటి సర్వేను పరిశీలించిన మంత్రి జూపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వే మంత్రి జూపల్లి కష్ణారావు మెంట్రాజ్‌పల్లిలో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. .మంత్రి వెంట ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఐడీసీ ఎంఎస్ చైర్మన్ తారచంద్ నాయక్, మండల స్పెసల్ ఆఫీసర్ యోహన్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో, విండోచైర్మన్‌లు, రైతులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

● ఏడో బెటాలియన్ అడిషనల్ డీసీపీ సురేష్

మోపాల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):ప్రతీ విద్యార్థి క్రీడల్లో చక్కటి ప్రతిభను కనబర్చాలని గెలుపు ఓటములు అనేది సహజమని ఓటమి అనేది గెలుపుకు పునాది అని ఏడోబెటాలియన్ అడిషనల్ డీసీపీ సురేష్ అన్నారు.మండలంలోని కంజర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న పదోజోన్‌స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏడవ బెటాలియన్ అడిషనల్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 గురుకుల పాఠశాలల నుండి 1190 మంది విద్యార్థులు ఇక్కడ ఒకేదగ్గర పండగ వాతావరణంలా ఉందని చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడారంగం కూడా చాలా ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబర్చారని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో నిలిచిన వారిలో ఆడవారు ఎక్కువ మెడల్స్ తీసుకువచ్చారని అన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ పోటీలో పాల్గొన్న విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోకి వెళ్లాలని తమ కళాశాలకు, తల్లిదండ్రులకు, దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంగణంలో పోలీసువారి ఆధ్వర్యంలో సంఘవిద్రోహుల శక్తులపైన ఏర్పాటు చేసిన విన్యాసం అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఆడవారు తమ ఆత్మరక్షణ కోసం ఎలా మెదలాలి ఎలా ఉండాలని అనే దానిపైనే చక్కటి విన్యాసాన్ని చేసి చూపించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలత మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి చేయూతనిచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, పీటీ టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కలెక్టరేట్ ఎదుట రెవెన్యూ ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విధినిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై కొంత మంది రైతుల పేరుతో దాడి చేయడాన్ని నిరసిస్తూ టీఎన్‌జీవో నిజామాబాద్ శాఖ పక్షాన గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రెవెన్యూ ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ్‌రెడ్డి, ప్రశాంత్, టిజీవో జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్‌కుమార్, పీఆర్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, కిషన్, టీఎన్‌జీవో కేంద్ర బాధ్యుడు గైని గంగారాం, వివిధ శాఖల ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన

ధర్పల్లి, నవంబరు14(ఆంధ్రజ్యోతి):సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంజన అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోనిక, సిహెచ్‌వో జెమ్స్, డీపీఎంవో శ్రీనివాస్, నర్సింగ్ అధికారి దినేష్, సుజాత, భూలక్ష్మి, మురళి, సంతోష్, వాజిద్, లత, పూజ, రాము తదితరులు పాల్గొన్నారు.

● ఇందల్వాయి సీహెచ్‌సీ తనిఖీ

డిచ్‌పల్లి:ఇందల్వాయి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.అంజన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హజరు పట్టిక, ఓపీ రిజిస్టార్ ను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు ఇచ్చే వ్యా క్సిన్ వెంటవెంటనే అందజేయాలని, సూచిం చారు. కుక్క, పాము కాటు మందు లు అందుబాటులో ఉంచాలని వైద్యులను ఆదేశించారు. గర్భిణులకు రక్తపరీక్షలు చేసి హిమోగ్లోబిన్ శా తం తెలుపాలని ల్యాబ్ టెక్నిసియన్ ను ఆదేశించారు. ఈ కార్యక్రుం లో భూమన్న, న్యూటన్, శ్రీనివాస్ పర్యవేక్షకులు అక్బర్ అలీ ఆనంద్, అనిత, ప్రకాశ్, గంగామని, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమెన్స్‌కబడ్డీ పోటీలు ప్రారభించిన వీసీ

డిచ్‌పల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి):టీయూ ఇంటర్ కాలేజ్ కబడ్డీ ఉమెన్ టోర్నమెంట్ గురువారం వీసీ యాదగిరి రావు క్రీడకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యాతో పాటు ఆటలకు వర్సిటీలో సమప్రాధాన్యం ఉంటుందని, క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ, అంత ర్జాతీయ అత్యంత ప్రతిభ కనబర్చి పతకాలు సాధిస్తారన్నారు. మహిళ శక్తి ఈ దేశానికి అవసరమని అందుకు మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ టోర్నమెంట్ గిరిరాజ్ కళాశాల విన్నర్, గా నిలిచిందని, డైరెక్టర్ బాల కిషన్ తెలిపారు. విజేతాలకు మెడల్స్ ట్రోపీలు అందజేశారు. వర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ బాలకిసన్, ఆర్గనైజింగ్ సెక్రటరి బీఆర్ నేతా, పలు కళాశాలల పిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



బోధన్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

బోధన్‌రూరల్,నవంబరు14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎన్యూమలేటర్లు పకడ్బందిగా నిర్వహించాలని బోధన్ ఎంపీడీవో బాల గంగాధర్ అన్నారు. గురువారం బోధన్ మండలంలోని పెంటాఖుర్దు క్యాంప్ గ్రామంలో సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఏఎంసీ చైర్మన్ సంధ్యదాము, తహసీల్దార్ విఠల్, ఎంపీవో మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

● బోధన్ పట్టణంలోని పలు వార్డులలో బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనితీరును పరిశీలించారు. సర్వేకు ప్రజలందరు సహకరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడానికే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

కమ్మర్‌పల్లి:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింట కుటుంబ సర్వేను గడువులోగా పూర్తి చేయాలని కమ్మర్‌పల్లి తహసీల్దార్ ఎం అం.జనేయులు అన్నారు. గుంరువారం మండలంలోని కమ్మర్‌పల్లి ఉప్లూర్, హసాకొత్తూర్, ఆర్ఆర్‌నగర్ గ్రామాలలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను ఎంపీ డీవో రాజా శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. పర్వేకు ప్రభుత్వం నిర్ధేశించిన గడువు ఈనెల18లోగాపూర్తిచేయాలని సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల్లోని ప్రతీ కుటుంబాన్ని సర్వేలో చేర్చాలని ఎన్యూమారేటర్లను ఆదేశించారు. వీరివెంట ఎంఈవో ఆంధ్రయ్య, ఎంపీవో సదాశివ్, ఏపీఎం కుంట గంగారెడ్డి, సతీష్, పంచాయతీ కార్యదర్శులు శాంతికుమార్, నరేందర్, సిబ్బంది ఉన్నారు.

● సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈవో

మోపాల్:నిజామాబాద్ రూరల్ మండలంలోని చక్రదర్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న కులగణన సర్వేను గురువారం జడ్పీ సీఈవో ఉషా పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సర్వే సమగ్రంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సర్వే చేపట్టాలని అన్నారు. ఆమె వెంట ఎంపీడీవో, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండలాల్లో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుంది. గురువారం ముప్కాల్ మండల ప్రత్యేక అధికారి స్రవంతి వేంపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబసర్వేను పరిశీలించారు. పక్కగా తప్పులు లేకుండా త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఎన్యుమారేటర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి.గౌస్‌మోహీనోద్దిన్, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం

సుభాష్‌నగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి):ప్రయాణికుల సమస్యలను విన్నవించేందుకు డయల్ యువర్ ఆర్టీసి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ ప్రాంతీయ అధికారి జానిరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డయల్ యువర్ ఆర్టీసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఆర్మూర్ సమస్యలు విన్నవించేందుకు 99 59226019, నిజామా బాద్ డిపో-1 9959226016, డిపో-2 9959226017, రీజినల్ మేనేజర్ 995 9226011, బోధన్ 9959226001, కామారెడ్డి 9959226018, బాన్సువాడ 9959226020 నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలను విన్నవించాలని కోరారు.

రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగుతున్నాయి : రిజిస్ట్రేషన్‌శాఖ డీఐజీ

ఖిల్లా, నవంబరు14 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సేవలు కొనసాగుతున్నాయి. అన్ని కార్యాలయాల్లో సిబ్బంది యధావిధిగా విధులు నిర్వహిస్తున్నారని స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల శాఖ డీఐజీ రమేష్‌రెడ్డి, డీఆర్ఆర్ ప్రసూనలు గురువారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయల్లో సేవలు నిలపి వేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమైనవని వారు తెలిపారు. జిల్లాలోని పది రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సేవలు అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది ఎలాంటి బంద్‌లు పాటించడం లేదని వారు స్పష్టం చేశారు. కొందరు దస్తావేజు లేఖర్లు మాత్రమే సేవలు నిలపివేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్ని తెరిచి ఉన్నాయని ప్రజలు ఈ విషయాన్ని గమనించి నేరుగా సంబంధిత సబ్ రిజిస్ట్రార్లను సంప్రదించి యధావిధిగా రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చని వారు తెలిపారు. సిబ్బంది పని చేయనప్పుడు వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాము. కాని అనవసరం గా సబ్‌రిజిస్ట్రేషన్లపై లేనిపోని ఆరోపణలు చేస్తే మాత్రం వారిపై చర్యలు తీసుకోవడం జరుగదని తెలిపారు.

పసుపు రైతులకు అవగాహన సదస్సు


సిరికొండ,నవంబరు14(ఆంధ్రజ్యోతి) :మండలంలోని గడ్కోల్ గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో స్పైస్‌బోర్డు సహాకారంతో రైతు వేదికల్లో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్పైస్‌బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజమాణిక్యంథామస్‌మోడి, నాబ్కాన్స్ ఉమ్మడి జిల్లాల కోఆర్డీనేటర్ స్పైస్‌బోర్డు మదవ సెక్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరక్టర్ సంపత్‌రెడ్డి,ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌డైరక్టర్లు, సీఈవో, రైతులు పాల్గొన్నారు.



చికెన్ ధరలు

రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.140	రూ.245	రూ. 265
వెన్‌కాబ్(కిలో)	: రూ.150	రూ.255	రూ. 275





బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.77100	రూ.71100	రూ.930

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : కంగువా (3డి తెలుగు) (9.30, 12.50, 4.10, 7.30, 10.50)
స్క్రీన్-2 : మట్కా (12.10, 3.35, 7.00, 10.25)
స్క్రీన్-3 : అమరన్ (11.45, 6.30)
: గ్లాడియేటర్-2 (తెలుగు) (3.15)
: గ్లాడియేటర్-2 (ఇంగ్లీష్) (10.00)
స్క్రీన్-4 : క (1.00)
: లక్కీ భాస్కర్ (4.15, 7.30)
: అమరన్ (10.45)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : అమరన్ (10.25)
: లక్కీ భాస్కర్ (1.40, 7.35)
: మట్కా (4.35, 10.40)
స్క్రీన్-3 : కంగువా (తెలుగు 3డి) (10.20, 1.25, 4.30, 10.40)
: అమరన్ (7.30)



దేవి : మట్కా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : అమరన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కంగువా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : దేవర (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్